## రక్తం చిందించిన.... వీర జవాన్ వర్ధంతి

# నాడు రక్తదానం చేద్దాం

సింధు ఆపరేషన్లో మృతి చెందిన మురళి నాయక్ పేరుతో సేవా కార్యక్రమాలు.

ఏప్రిల్ 14న కల్లితాండలో.... జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.

పిలుపునిచ్చిన జిల్లా చైర్మన్, సినీ నిర్మాత, జిఎం సురేష్.

గోరంట్ల ఏప్రిల్ 12 సీమ వార్త.



దేశభక్తులకు మరియు యువతకు వినమ్ర విజ్ఞప్తి, భారతమాత రక్షణ కోసం సరిహద్దులో ప్రాణాలర్పించిన మన గడ్డ ముద్దుబిడ్డ, శ్రీ వీ. మురళీనాయక్ గారి త్యాగం చిరస్మరణీయం. 2025 ఏప్రిల్ 9న జరిగిన 'ఆపరేషన్ సిందూర్'లో ఆయన వీరమరణం పొంది ఏడాది పూర్తవుతోంది. అమరవీరుడు మురళీనాయక్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని, వారి తల్లిదండ్రులు శ్రీమతి జ్యోతిబాయ్, శ్రీ శ్రీరాములు నాయక్ గారి ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (శ్రీ సత్యసాయి జిల్లా శాఖ) వారు భారీ రక్తదాన శిబిరాన్ని, అమరజవాన్ స్వస్థలమైన గోరంట్ల మండలంలోని కల్లితాండా వద్ద ఏర్పాటు చేయడమైనది. ఒక సైనికుడు సరిహద్దులో రక్తం చిందించి దేశాన్ని కాపాడితే,అదే సైనికుడి జ్ఞాపకార్థం మనం ఇచ్చే రక్తం మరో పది మంది ప్రాణాలను కాపాడుతుంది. కార్యక్రమ వివరాలు తేదీ: 14 ఏప్రిల్ 2026 మంగళవారం - మిగతా3లో

సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

సోమవారం 13 ఏప్రిల్ 2026

# నీటి పథకాలకు నిధుల గ్రహణం!




- పదవీకాలం ముగుస్తున్న గ్రామ పాలక మండళ్లు.
- బోరుబావులలో అడుగంటిన జలాలు.
- బీటలు బారిన చెరువులు, ఇతర జలాశయాలు.
- బిందెడు నీటికోసం రోడ్డెక్కుతున్న మహిళలు.
- నిరుపయోగంగా మారిన తాగు నీటిపథకాలు.
- అడవిలో నీటి గలగలలు లేవు
- వీధినల్లాలలో వచ్చే కొద్దిపాటి నీరు కలుషితం.
- జిల్లాకు తాగునీరు అందించే నీటి ప్రాజెక్టులు నీరు లేక వెలవెల.
- సత్యసాయి జిల్లాలో తాగునీటికి కటకట





## కంటి చూపే జీవితానికి వెలుగు..!!

- ధర్మవరంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో నిర్వహిస్తున్న ఉచిత కంటి శిబిరం ఐదవ రోజు విశేష స్పందన
- మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో నిర్వహిస్తున్న ఉచిత కంటి శిబిరం 5వ రోజు కూడా విజయవంతంగా కొనసాగింది.
- కంటి ఆపరేషన్లు పొందిన రోగులతో మంత్రి సత్య కుమార్ యాదవ్ వీడియో కాల్ ముచ్చట
- 40 మందికి విజయవంతమైన కంటి ఆపరేషన్లు -- మంత్రి అభినందనలు
- రోగుల ఆనందమే నాకు ప్రేరణ -- మంత్రి సత్య కుమార్ యాదవ్
- ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం మా లక్ష్యం -- మంత్రి సత్య కుమార్
- ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరిస్తాం -- మంత్రి సత్య కుమార్
- ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందించడమే నా ధ్యేయం -- మంత్రి సత్య కుమార్
- కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు -- వైద్యుల సూచన




## హంద్రీనీవా నీళ్ల కోసం... చెరువులు సిద్ధం చేయండి..!!



- రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులు మరో నెలలోగా పూర్తి చేయాలి
- అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- చెరువు మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత
- హంద్రీనీవా ద్వారా చెరువుకు నీరు అందించేలా ప్రణాళికలు

## చేతి కంది, గుమ్మం చేరే టైం కు....

# పంట పై పగ

- గంగంపల్లిలో రైతు రుద్ర ప్రకాష్ మొక్కజొన్న పంటకు నిప్పు పెట్టిన దుండగులు.
- ఎకరాకుపైగా అగ్గికి బుగ్గి... 1.59 లక్షల విలువైన పంట, డ్రిప్పు అగ్గికి ఆహుతి.
- పగతో నిప్పు పెట్టారా... వేసవి నేపథ్యంలో ప్రమాదవశాత్తు జరిగిందా.
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత రైతు రుద్ర ప్రకాష్.







## ఘనంగా జరిగిన రిషి విద్యాలయ
# ప్రథమ వార్షికోత్సవం వేడుకలు.

ధర్మవరం ఏప్రియల్ 12, సీమ వార్త ;

ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయలో ప్రథమ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల స్థాపన తర్వాత నిర్వహించిన ఈ తొలి వార్షికోత్సవానికి ప్రముఖులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొనడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం వినాయక ప్రార్థనతో ప్రారంభమై, అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో ప్రేక్షకులను అలరించడం జరిగిందని తెలిపారు. చిన్నారుల ప్రతిభ, ఆత్మవిశ్వాసం అందరినీ ఆకట్టుకుంది అని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, నైతిక విలువలను పాటించాలని తెలిపారు. సిఏఓ రవీంద్ర తన ప్రసంగంలో పాఠశాల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ప్రధానోపాధ్యాయులు గోపినాథ్




మాట్లాడుతూ,వచ్చే విద్యా సంవత్సరంలో ప్రారంభించబోయే పి5 మోడల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అలాగే స్పేస్ ల్యాబ్ గురించి వివరించి, దీని ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పరిశోధనా దృక్పథం పెంపొందుతుందని తెలిపారు.
ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు, ప్రతి



విద్యార్థి తల్లిదండ్రులను సత్కరించడం జరిగింది అని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ, తల్లిదండ్రుల సహకారం వల్లే విద్యార్థులు విజయాలను సాధిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలోతల్లిదండ్రులు, ఏ ఓ రంగారెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు , బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలి

– యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రా రెడ్డి

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 12 సీమవార్త :

విద్యారంగంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వర కుమారి ధర్మవరం పట్టణంలో యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల్లో దాదాపు 50 శాతం మహిళ ఉపాధ్యాయుల ఉన్నారు అయితే పనిచేసే పాఠశాలలో అనేక చోట్ల కనీస సౌకర్యాలు లేవు లైంగిక వేధింపులు భద్రతా సమస్యలు ఎదురవుతున్నాయి అని




ఆవేదన వ్యక్తం చేశారు. సెలవులో వినియోగించడంలో కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావడం దురదృష్టకరమన్నారు. కుటుంబ బాధ్యతలు విధి నిర్వహణ రెండిటిని సమన్వయం చేసుకుంటూ శ్రమించి పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సంక్షేమానికి రక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు,ప్రభుత్వ పాఠశాలలలో మహిళ ఉపాధ్యాయులకు ప్రత్యేక స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేయాలి అని,పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక టాయిలెట్స్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలి అని, మహిళా టీచర్ల భద్రతా నిమిత్తం ఒక ప్రొటెక్షన్ సెల్ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయాలి అని తెలిపారు. అదేవిధంగా అనారోగ్యం చదువుల నిమిత్తమే కాక పెళ్లయిన బిడ్డలకు తీవ్ర అనారోగ్యం , శాస్త్ర చికిత్స , డెలివరీ సమయాల్లో కూడా వినియోగించే విధంగా చైల్డ్ కేర్ లీవ్ ను మార్పు చేయాలి అని తెలిపారు. తదుపరి మహిళా ఉపాధ్యాయులతో సంతకాల సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి యుటిఎఫ్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి మహిళా సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి అమర్నాథ్ రెడ్డి, , జిల్లా కార్యదర్శిలు నాగేంద్రమ్మ, లతా దేవి , మహిళ యుటిఎఫ్ నాయకత్వం మణిమాల ,యాస్మిన్ సుల్తాన్ , రామాంజనేయులు వెంకట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పురాతన నాణ్యముల ప్రదర్శన - రాయలసీమ నాణెముల సేకరణ సంఘం అధ్యక్షులు నాగరాజారావు. కళాజ్యోతి కార్యదర్శి బి. రామకృష్ణ.

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 12 సీమవార్త ;

పట్టణంలోని కళాజ్యోతి వారి ఆధ్వర్యంలో పురాతన నాణెముల ప్రదర్శన కళాజ్యోతి ఆవరణములో ఏప్రిల్ 11, 12 రెండు రోజులపాటు కళాజ్యోతి ఆధ్వర్యంలో కార్యదర్శి రామకృష్ణ ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజు అధ్యక్షులు నారాయణ, రాయలసీమ నాణ్యముల సేకరణ సంఘం అధ్యక్షులు కేహెచ్ నాగరాజరావు, కార్యదర్శి వి విష్ణు భగవాన్ , కళాజ్యోతి కార్యదర్శి బి. రామకృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రకు సజీవ సాక్షాలు ఈ చారిత్రక నాణెములు అని తెలిపారు. తొలి తెలుగు శాసనమును క్రీస్తు శకం 575లో రేనాటి చోళ రాజు, ధనుంజయ ఎరికల్ ముత్తు రాజు వేయించడం జరిగిందన్నారు. ఈ శాసనం కడప జిల్లాలోని కలమల్ల గ్రామంలో లభ్యమయిందని తెలిపారు. దేశవ్యాప్తంగా మన తెలుగు రాష్ట్రాలలో విద్యాసంస్థల ఆహ్వానం మేరకు ప్రపంచ దేశాల నాణ్యములు నోట్లు వివిధ రాజుల కాలం నాటి పురాతన నాణెములను ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు విద్యార్థులు విజ్ఞానము కొరకు క్రీస్తుపూర్వం క్రీస్తు శకం వరకు వినియోగములోని నాణ్యములతో పాటు ఇండో గ్రీకులు ఇండో సాసానియన్ రాజులు కోటిలింగాల నాణ్యములు శాతవాహనులు ఇచ్చువాక్కులు, సెబికా రాజులు హిరణ్యక ఆనంద గోత్రికులు గుప్తులు విష్ణు కుండీనులు మగధరాజులు పల్లవులు జోలులు ఉజ్జయిని రాజులు తదితరులు వారి కాలము నాది నాణ్యములు ప్రదర్శనలో ఉంటాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో



సుమారు 250 దేశాలకు పైగా నాణ్యములు, ప్రపంచ దేశాల నోట్ల ప్రదర్శన, మొదటి, రెండవ ప్రపంచ యుద్ధం కాలమనాటి నోట్లు ప్రదర్శనలో ప్రతి ఒక్కరూ వీక్షించవచ్చునని తెలిపారు. ఈ రెండు రోజుల్లో దాదాపు 1,000 మందికి పైగా ప్రజలు వీక్షించి తన సంతోషాన్ని వ్యక్తం చేసి వెళ్లడం జరిగిందని తెలిపారు.ఈ నాణెముల ప్రదర్శన తిలకించుటకు వందల సంఖ్యలో యువతి, యువకులు విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు, సీనియర్ సిటిజన్ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాజ్యోతి కార్యదర్శి బి రామకృష్ణ, ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, కే రమేష్ బాబు, ఎల్ఐసి రామన్న, కే సోమశేఖర్, సలహాదారుడు ఎస్ రామకృష్ణ, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట - నారీ శక్తి అభియాన్

– మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లును చట్టబద్ధం చేయడంపై మహిళల హర్షం

– పి.ఎమ్ నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటి సుధా.

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 12 సీమవార్త :

భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో చరిత్రలో నిలిచిపోయేటువంటి నారీ శక్తి అభియాన్ ద్వారా చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ల బిల్లులు చట్టబద్ధం చేయడం చాలా సంతోషకరమని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటి సుధా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో భారతదేశ అభివృద్ధికి చరిత్రలో నిలిచిపోయే ఎన్నో అద్భుతమైన సంస్కరణలు తీసుకురావడం జరిగినది అని,ముందుగా చెప్పుకోవలసింది మొదటి మహిళా పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము , మొట్టమొదటి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అని ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.మహిళలకు సొంత ఇంటి కలను సహకారం చేసే విధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్క మహిళ తన సొంత ఇంటి కలని నిజం చేసే విధంగా నిర్ణయం తీసుకున్నారని అలాగే బ్యాంకుల ద్వారా ముద్ర రుణాలు,అలాగే ఉజ్వల యోజన ద్వారా మహిళలు వంట గదిలో ఇబ్బంది పడకూడదు అనే



ఉద్దేశంతో ప్రతి ఒక్క ఇంటికి గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ఒక మంచి ఇల్లాలు ఇంటిని ఎలా అయితే చక్కబెడుతుందో అదేవిధంగా భారతదేశం కీలక నిర్ణయాలు తీసుకునే చట్టసభల్లో మహిళలు ఉంటే భారతదేశం మరింత అభివృద్ధి చెందుతుందని భావించి మహిళలకు గత సెప్టెంబర్ 2023వ సంవత్సరంలో మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం జరిగినది ఈరోజు ఆ బిల్లుని చట్టబద్ధం చేయడం చాలా సంతోషకరమని తెలిపారు.యావత్ భారతదేశంలోని మహిళలందరూ ఈ విషయాన్ని కొనియాడుతున్నారు. రాబోయేటువంటి రోజుల్లో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ ముందుకు నడుస్తామని ఈ సందర్భంగా నారీ శక్తి అభియాన్ పథకం తెచ్చిన నరేంద్ర మోడీకి మహిళల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. స్థానికంగా వచ్చే ఎన్నికల్లో కూడా మహిళలు సత్తా చాటాలని తెలియజేశారు.ఈ కార్యక్రమములో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు పోరాళ్ల మహాలక్ష్మి, జిల్లా కార్యదర్శి శారదమ్మ, సీనియర్ నాయకురాలు రాధమ్మ, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మంజుల భాయ్, బీరే విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## సామకోటి చేతులతో... సుధ మోటార్స్ షోరూం ప్రారంభం.

గోరంట్ల ఏప్రిల్ 12 సీమ వార్త.



తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి, టిడిపి జిల్లా నాయకులు, కురుబ సంఘం రాష్ట్ర నేత సామకూటి ఆదినారాయణ చేతుల మీదుగా ఆదివారం గోరంట్లలో సుధ



మోటార్ షోరూమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ సుధాకర్ కి శుభాకాంక్షలు తెలియజేసి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, కెసాని ఆదినారాయణ, కమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుని పరామర్శించిన కూటమి నాయకులు

మడకశిర ఏప్రిల్ 12 సీమ వార్త



క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు ను పరామర్శించిన గౌడనహళ్లి కూటమి నాయకులు మండల పరిధిలోని గౌడనహళ్లి పంచాయితీ మడకశిర క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు ద్విచక్రవాహనం మీద వెళ్తూ గాయపడి జమ్మానిపల్లి గ్రామం లో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న గౌడనహళ్లి కూటమి నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ నరసింహప్ప, మాజీ డీలర్ ఈరమాలే గౌడ్, టీడీపీ నాయకులు నాగరాజు, తదితరులు పాల్గొని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరగా మురళీ బాబు కోలుకోవాలని తెలిపారు.

## పలు శుభ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి



మడకశిర ఏప్రిల్ 12 సీమ వార్త

నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం జరిగిన వివిధ శుభ కార్యక్రమాల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. పట్టణంలోని యాదవ్ భవన్ లో వివాహానికి హాజరై అనంతరం శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయం లో జరిగిన వివాహానికి హాజరు కావడం జరిగింది. అనంతరం అదేవిధంగా హిందూపురం కంచి కామాక్షి కళ్యాణ్ మండపం జరిగిన గుండుమల దాసప్ప మనవరాలు వివాహానికి హాజరై అనంతరం సత్యసాయి జిల్లా టిడిపి జనరల్ సెక్రటరీ హనుమప్ప బంధువు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. ఈ సందర్భంగా ఆయా మండల లో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రొల్ల నూతన ఎస్సైగా నరసింహుడు బాధితుల స్వీకరణ

మడకశిర ఏప్రిల్ 12 సీమ వార్త :



నియోజకవర్గ పరిధిలోని రోళ్ళ మండలం నూతన ఎస్సైగా కే.నరసింహుడు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ నుండి రొళ్ళ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎం.గౌతమి సత్యసాయి జిల్లా విఆర్ కు బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎస్సై నరసింహుడు మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని దానిని భాగంగానే ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## శుభ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా సమన్వయకర్త

మడకశిర ఏప్రిల్ 12 సీమ వార్త



మండల పరిధిలోని చందకచెర్ల పంచాయతీలో గల మరువపల్లి గ్రామంలో ఆదివారం వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటేష్ వివాహంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలకప్ప రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి , మాజీ మండల కన్వీనర్ రామ్ రెడ్డి , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహామూర్తి , జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టిడి పల్లి రంగనాథ్, యువజన విభాగం అధ్యక్షుడు శేషాద్రి, మండల అధ్యక్షులు నరేష్ రెడ్డి ,పట్టణ కన్వీనర్ ఓం కుమార్, పంచాయతీ అధ్యక్షులు వైబిఎల్ బాలకృష్ణారెడ్డి గారు, చందకచర్ల పంచాయతి అధ్యక్షులు హరి, సీనియర్ నాయకులు రుద్రప్ప, మల్లేశప్ప, గిరీష్, శశి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

టి సుండుపల్లె, ఏప్రిల్ 12 సీమ వార్త

ఏప్రిల్ 14న ఉదయం 9 గంటలకు టీ సుండుపల్లెలో జరగబోతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కులమత వర్గ విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసి ఐక్యంగా జయప్రదం చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కె వి రమణయ్య తెలియజేయారు.మన కోసం మన భవిష్యత్తు కోసం తన జీవితాన్ని ధారబోసిన ఓ మహా మేధావికి ఘన నివాళి అర్పించుకుందాం. ఏప్రిల్ 14న ఉదయం 9 గంటలకు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని జరుపబోతున్నాం. కావున అందరము కలిసి ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటున్నాం.

## చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుంది.. :సీఐ, ఎస్ఐ

సోమందేపల్లి ఏప్రిల్ 12 సీమ వార్త



మండల కేంద్రంలోని చల్లాపల్లి గ్రామంలో సీఐ రాఘవన్,ఎస్ఐ సుధాకర్ యాదవ్ ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకునేందుకు గ్రామసభ నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలతో చర్చించి వారి సమస్యలు అభ్యంతరాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి తగు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రజలకు పలు అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు,సైబర్ క్రైమ్, ఫోన్ కాల్స్, ఓటీపీలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా మోసాల నుంచి జాగ్రత్తలు,పబ్లిక్ సెక్యూరిటీ, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండడం, డ్రగ్స్, పేకాట, బైక్ రేసింగ్, గృహహింస వంటి సమస్యలు మరియు వాటి వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు పోలీసులు ప్రజలకు తెలియజేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ చట్టాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించవలసినదిగా సూచించారు. గ్రామస్థులు కూడా పోలీసులకు సహకరిస్తామని,ఎలాంటి అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే సమాచారం అందిస్తామని తెలిపారు.

## కృపాకర్ రెడ్డి కి అభినందనలు తెలిపిన దీపికా వేణు రెడ్డి



**లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 12** :పరిగి మండలం శాసనకోట వద్ద ప్రముఖ వ్యాపారవేత్త కృపాకర్ రెడ్డి ఏర్పాటుచేసిన ఇండస్ వ్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఇండస్ వ్యాలీ ఏర్పాటు చేయడంపై ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి అధ్యక్షులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా ఉరవకొండ పార్టీ పరిశీలకులుగా గోవర్ధన్ రెడ్డి నియామకం

మడకశిర ఏప్రిల్ 12 సీమ వార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ కార్యదర్శి పార్లమెంటు గా నియమితులైన వై.సి. గోవర్ధన్ రెడ్డిని ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్ గా నియమించడం జరిగిందన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, సంబంధిత రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులకు సహాయకారిగా వ్యవహరిస్తారు. కేంద్ర కార్యాలయం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులుకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు.

## మహాసంకల్ప గర్జన పోస్టర్లు విడుదల.



పెనుకొండ ఏప్రిల్ 12 సీమవార్త.

పాత పెన్షన్ కోసం మే 1న కడప లో చేపట్టిన మహాసంకల్ప గర్జనకు తరలిరావాలని ఏపీ సిపిఎస్ఈఏ స్టేట్ కౌన్సిలర్ రంగేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాసంకల్ప గర్జన కార్యక్రమ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉంటామన్నారు. నాలుగు లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు మే 1న కడపలో జరిగే కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు వెంకటేష్ ,ముత్యాలప్ప, నరేష్ కుమార్ ,శ్రీనివాసులు, బాబు, రుద్రేశ్, మల్లికార్జున ,చంద్రమౌళి, సంజీవ ,ప్రభాకర్ రెడ్డి, ఉలవల నాగరాజు, రామాంజనేయులు, రామకృష్ణ, రమేష్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి శిబిరం ఐదవ రోజు విశేష స్పందన..

- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు




**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 12 సీమవార్త** : మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో నిర్వహిస్తున్న ఉచిత కంటి శిబిరం 5వ రోజు కూడా విజయవంతంగా కొనసాగింది అని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలోకంటి ఆపరేషన్లు పొందిన రోగులతో మంత్రి సత్య కుమార్ యాదవ్ వీడియో కాల్ ద్వారా ముచ్చటించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ఈ శిబిరంలో40 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందని తెలిపారు.మంత్రి చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహించడం సంతోషించిదగ్గ విషయము అని తెలిపారు. అనంతరం

మంత్రి సత్య కుమార్ యాదవ్, వీడియో కాల్ ద్వారా శస్త్రచికిత్సలు పూర్తి చేసుకున్న రోగులతో , శంకర నేత్రాలయ వైద్య సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ, శస్త్రచికిత్సల అనంతరం వారి అనుభవాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కంటి చూపు తిరిగి పొందిన ఆనందాన్ని వ్యక్తం చేసిన రోగులతో ముచ్చటిస్తూ, వారి సంతృప్తి తనకు మరింత ప్రేరణనిస్తుందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి కొనసాగుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా ఐదవ రోజు నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 99 మంది రోగులు పాల్గొనగా, అందులో 25 మందిని కంటిశుక్లం శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికైన వారికి ఈనెల 16వ తేదీ వరకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. అదనంగా వివిధ దృష్టి లోపాలతో బాధపడుతున్న 20 మందిని మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేయడం జరిగిందన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్య రంగంలో మరింత విస్తృత మార్పులు తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించనున్నాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు భాను ప్రకాష్ రెడ్డి, శంకర నేత్రాలయ ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ అసెంబ్లీ అబ్జర్వర్ గా నియామకం పట్ల హర్షం



మడకశిర ఏప్రిల్ 12 సీమ వార్త

వైకాపా అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ కార్యదర్శి (పార్లమెంటు) గా నియమితులైన వై.సి. గోవర్ధన్ రెడ్డి ని అనంతపురం జిల్లా ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్ గా నియమితులైన శుభ సందర్భంగా ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

**పట్టణంలో కేక్ కట్ చేసి గోవర్ధన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన సమన్వయకర్త ఈరలక్కప్ప.**

ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శి నాగభూషణరెడ్డి, మండల కన్వీనర్ శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓం కుమార్, రాష్ట్రమాజీ రాష్ట్ర ఒక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, మడకశిర నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, పబ్లిక్ సిటీవింగ్ అధ్యక్షులు సికిందర్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహా, బూత్ కన్వీనర్ మల్లికార్జున,రైతు విభాగం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్,ఎంపీటీసీ జయరామ్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, పట్టణ కార్యదర్శులు రఘునందన్, నాగభూషణరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, కో కన్వీనర్ ధను, పంచాయతీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి,హరి, విద్యార్థి సంఘం నాయకులు వసీంబేగ్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు లక్ష్మీనారాయణ,ఎస్ బాబు,రుద్రప్ప, నారాయణ స్వామి, చిరంజీవి, రవికుమార్,హరి, రంగస్వామి,శివకుమార్, అన్వేష్,మాజీ డీలర్ చంద్ర, రాజు, హనుమంతరెడ్డి, చంద్రశేఖర్,రాజశేఖర్,కృష్ణ, నరసింహప్ప,మల్లేశప్ప, రాజ్ కుమార్, మొదలగువారు హాజరైనారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం - ఎస్సై మల్లికార్జున రెడ్డి



**ఓబులదేవరచెరువు (ఏప్రిల్13)సీమవార్త:** మండే వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎస్సై మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు.ఓడి చెరువు గాజుగుంటపల్లి హైవే అశోక్ రెడ్డి డాబా వద్ద డాబా యజమాని అశోక్ రెడ్డి,టీ స్టాల్ హరినాథ్ రెడ్డి ల సహకారంతో ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా ఎస్సై మల్లికార్జునరెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ రోద్దం శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రస్తుత వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బైపాస్ లో వచ్చి పోయే ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు ఎంతో అభినందనీయం అన్నారు.తాగునీరు ఏర్పాటు చేయడం పుణ్య కార్యక్రమం కూడా అన్నారు.ఈ కార్యక్రమంలో గాజుగుంటపల్లి చెందిన పలువురు యువకులు పాల్గొన్నారు.

## బోడె రామచంద్ర యాదవ్ ధర్మదీక్షలో పాల్గొన్న సత్యసాయి జిల్లా బీసీవై పార్టీ నాయకులు

పుట్టపర్తి ఏప్రిల్ 12 (సీమవార్త బ్యూరో)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తూ, బీసీ అన్ని వర్గాల అభివృద్ధినీ ఆకాంక్షిస్తూ విజయవాడలో భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ తలపెట్టిన ధర్మదీక్ష కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా బీసీవై పార్టీ నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా హిందూపురం నుంచి నాయకులంతా మంగళగిరి పూలే మండల భవన్ ప్రాంగణం నందు ధర్మదీక్షలో ఉన్న బోడె రామచంద్ర యాదవ్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో బిసివై పార్టీ నాయకులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వధూ,వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె



ఓబులదేవరచెరువు (మార్చి13)సీమవార్త:

ఓడి చెరువు సహకార సంఘం అధ్యక్షులు టి. మహబూబ్ బాషా తమ్ముడి కుమారుడి వివాహానికి హాజరై మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. హిందూపురం జి వి ఎస్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన వివాహ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె పాల్గొన్నారు.ఓడి చెరువుకు చెందిన టిడిపి నాయకులు,సహకార సంఘం అధ్యక్షులు టి. మహబూబ్ బాషా సోదరుడి కుమారుడి వివాహానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా పల్లెతోపాటు మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి టిడిపి కన్వీనర్ శెట్టి వారి జై చంద్ర,నాయకులు బుద్ధల గోపీనాథ్ రెడ్డి,జౌళి బాబా,ఎద్దుల నరసింహారెడ్డి,అబుల్ హుస్సేన్ ఆలం వలి,శివారెడ్డి తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గంలో పర్యటన

మడకశిర ఏప్రిల్ 12 సీమ వార్త




నియోజకవర్గ లో సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షులు టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటారని కన్వీనర్లు నాగరాజు, లక్ష్మీ నర్సప్ప, ఈరన్న, తిప్పే స్వామి, కృష్ణమూర్తి, నాగరాజు తెలిపారు. శాసనసభ్యులు, టి.టి.డి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు , మాజీ శాసనమండలి సభ్యులు, టి.డి.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి 13-04-2026 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12.00 గంటలకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అని వారు తెలిపారు .

## ఆగ్రో ఫార్మ్ అండ్ రీ స్టార్స్ ను ప్రారంభించిన కృపాకర్ రెడ్డి



లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 12 :

పరిగి మండలం శాసనకోట వద్ద ప్రముఖ వ్యాపారవేత్త కృపాకర్ రెడ్డి ఆదివారం ఇండస్ వ్యాలీ (ఆగ్రో ఫార్మ్ అండ్ రీస్టార్స్) ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ హిందూపురం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, సేవ మందిర్ స్వచ్ఛంద సంస్థల చైర్మన్ కేటీ శ్రీధర్ హాజరయ్యారు. సందర్భంగా ఇండస్ వ్యాలీని ఏర్పాటుచేసిన కృపాకర్ రెడ్డి కి నాయకులు అభినందనలు తెలియజేశారు. అనంతరం కృపాకర్ రెడ్డి కుటుంబ సభ్యుల సైతం శుభాకాంక్షలు తెలియజేశారు.

## శుభకార్యంలో పాల్గొన్న మిత్రబృందం



**లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 12**
పరిగి మండలం శాసనకోట వద్ద ప్రముఖ వ్యాపారవేత్త కృపాకర్ రెడ్డి ఇండస్ వ్యాలీ (ఆగ్రో ఫార్మా అండ్ రీ స్టార్స్)ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లేపాక్షి మండలానికి చెందిన ఆయన మిత్రబృందం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయనకు అభినందనలు తెలు పుతూ బహుమతిని బహుకరించారు. రానున్న రోజుల్లో ఈ ఆగ్రో ఫార్మ్ అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కృపాకర్ రెడ్డి మిత్ర బృందానికి విందు భోజనం ఏర్పాటు చేశారు.

# వివాహ వేడుకల్లో...
# యాడికి వైసీపీ నేత బాలా రమేష్ బాబు

యాడికి ఏప్రిల్ (12) సీమ వార్త..

యాడికి మండల కేంద్రానికి చెందిన కంచం వాసుదేవ రెడ్డి ఆహ్వానం మేరకు వారి కుమార్తె వివాహం తాడిపత్రిలోని ఏఎన్ఆర్ గార్డెన్స్ నందు హాజరై నూతన వధూవరులు (రూప వెంకట సాయి తేజ రెడ్డి)లను ఆశీర్వదించారు అలాగే యాడికిలో గతంలో పనిచేసిన హౌసింగ్ ఏఈ మంగళ కృష్ణా రంగనాయకులు ఆహ్వానం మేరకు వారి కుమారుని వివాహం తాడిపత్రిలోని శ్రీ పద్మావతి కళ్యాణమండపం నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అలాగే యాడికి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన మద్ద ఈశ్వరయ్య ఆహ్వానం మేరకు వారి కుమారుని వివాహం నిట్టూరులోని శ్రీ శ్రీనివాస కళ్యాణం మండపం నందు హాజరై అలాగే వి కొట్టాలపల్లి గ్రామానికి చెందిన పల్లా చిన్నా రంగారెడ్డి ఆహ్వానం మేరకు వారి కుమారుని వివాహం కొట్టాలపల్లి గ్రామం నందు హాజరై అలాగే బాలా రమేష్ బాబు ముఖ్య అనుచరుడు అంకాలమ్మ వీధి కి చెందిన కీ"శే"బోయ కంబగిరి కుమార్తెలి వివాహానికి ప్యాపిలి మండలం



హుసేనాపురం గ్రామం నందు హాజరై అలాగే యాడికి లోనే దర్గా వీధికి చెందిన దర్గా మహమ్మద్ గారి ఆహ్వానం మేరకు వారి కుమార్తె వివాహం యాడికి లోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణమండపం నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అలాగే కుందనకోట గ్రామానికి చెందిన చెన్నప్ప ఆహ్వానం మేరకు వారి



మనవరాలి కేశఖండన కార్యక్రమానికి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో సజ్జలదిన్నె రాజు పేరం చలపతి రెడ్డి పిన్నేపల్లి రవిశంకర్ రెడ్డి చిదంబ రెడ్డి వెల్లబోయిన వెంకటేష్ కల్లమడి కర్ణాకర్ సుద్దాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో... స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ - బొంబాయి రమేష్ నాయుడు



యాడికి ఏప్రిల్ (12) సీమ వార్త..

బియాడికి మండలం చందన గ్రామం వద్ద ఉన్న రామప్ప కొండ దేవాలయం యందు మద్ద ఈశ్వరయ్య కుమారుడు విజయ్ శంకర్ వెడ్స్ అనుష్క ల వివాహం కు హాజరై గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మరియు నిట్టూరు గ్రామంలో శ్రీనివాస కల్యాణమండపంలో గుజ్జల రామకృష్ణ కుమారుడు భరత్ వెడ్స్ దివ్య వారి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు

## రక్తం చిందించిన....
## వీర జవాన్ వర్ధంతి నాడు రక్తదానం చేద్దాం.

-మొదటిపేజీ తరువాయి

సమయం -ఉదయం 9:00 గంటల నుండి.. మురళీనాయక్ అభిమానులు, భారత సైన్యాన్ని ప్రేమించే దేశభక్తులు మరియు స్వచ్ఛంద సేవకులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని, ఆయన ఆత్మకు నిజమైన నివాళి అర్పించాలని కోరుతున్నాము. మీరు చేసే ఈ చిన్న సాయం ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతుంది.?మరిన్ని వివరాలకు 8106733307, 9441245857 సంప్రదించాలని క్రెడిట్ కార్డ్ సొసైటీ జిల్లా చైర్మన్ సురేష్ తెలిపారు.

## హంద్రీనీవా నీళ్ల కోసం...
## చెరువులు సిద్ధం చేయండి..!!





కనగానపల్లి ఏప్రిల్ 12 సిమ వార్త.

కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డి వారి కుంట చెరువు మరమత్తు పనులు నెలలోగా పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఆదివారం ఆమె చెరువు మరమ్మతుపనులను అధికారులతో కలిసి పరిశీలించారు. 2024లో అక్టోబర్ 21న కురిసిన అతి భారీ వర్షాలకు ఈ చెరువు తెగిపోగా.. చెరువు మరమ్మతులకు డీఎంఎఫ్ గ్రాంట్ 86లక్షలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన పనులను మార్చి 17న ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ నేపథ్యంలో చెరువు మరమ్మతు పనులను ఆమె ఆదివారం పరిశీలించారు. పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. ఇప్పటికే 30 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వివరించారు. మిగిలిన పనులు కూడా నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనులు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. కట్ట నిర్మాణం, రివిటింగ్ లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తూముల రిపేరీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో వర్షాలు వచ్చినప్పుడు చెరువు తెగిపోయి చాలా నష్టం వాటిల్లిందని.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు హంద్రీనీవా కాలువ నుంచి చెరువుకు నీరు అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రూ.9.5 లక్షలతో ఈ పనులు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఆ పనులు కూడా పూర్తి చేస్తే చెరువుకు నీరు ప్రతి ఏటా అందుతుందన్నారు.

## చేతి కంది, గుమ్మం చేరే టైం కు....పంట పై పగ.

గోరంట్ల ఏప్రిల్ 12 సీమ వార్త.

ఐదు నెలలపాటు రాత్రింబవళ్లు కష్టించి మొక్కజొన్న పంట సాగు చేసి మంచిదిగుబడి వచ్చి కోతకు సిద్ధమై తన ఇంటి గుమ్మంకు పండించిన ధాన్యం చేరుకునే టైముకు గుర్తుతెలియని వ్యక్తులు పట్టపగలు మిట్ట మధ్యాహ్నం పొలం వద్ద ఎవరూ లేని సమయంలో ఆ పంటకు నిప్పు పెట్టడంతో తీవ్రం నష్టం వాటిల్లని సంఘటన గోరంట్ల మండలంలోని ఎగువ గంగంపల్లి గ్రామానికి చెందిన రైతు రుద్ర ప్రకాష్ కు చోటుచేసుకుంది. బాధిత రైతు వివరాల మేరకు ఇలా ఉన్నాయి తన గ్రామ చివర తన రెండు ఎకరాల పొలంలో గత ఐదు నెలల క్రితం మొక్కజొన్న పంట సాగు చేశానని దిగుబడి సైతం ఆశ జనకంగా వచ్చిందని అయితే ఒకటి రెండు రోజుల్లో పంట కోత కోసి ఇంటికి చేరే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పంటకు నిప్పు పెట్టి తీవ్ర నష్టాన్ని కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటకు నిప్పు అంటుకున్న సంఘటన సకాలంలో గమనించి ఆర్పగలిగామని అయినప్పటికీ ఒక ఎకరా పంట తీవ్ర నష్టం వాటిల్లిందని తద్వారా లక్ష రూపాయల దాకా పంట నష్టం తో పాటు మరో 30 వేల విలువచేసే డ్రిప్పు కాళీ బూడిదైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులకు ఆదివారం సాయంత్రం రైతు రుద్ర ప్రకాష్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారులు అంచనా వేసి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## నీటి పథకాలకు నిధుల గ్రహణం..!!

( శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జి --- సీమవార్త ):

ఖరీఫ్ సీజన్ దగ్గరలో ఉంది.తొలకరి జల్లులు కురుస్తాయని బిఅనుకున్నా వాతావరణంలో మార్పులు చూస్తే ఆ పరిస్థితి కనుచూపు మేరలో కనిపించడం లేదు.ఎండ..వర్షం,తుఫాను.గాలి, మేఘవృతం అన్ని ఒకేసారి ఏర్పడవచ్చును అని వాతావరణ పరిశోధకులు తెలియచేస్తున్నారు.ప్రస్తుతం జిల్లాలో సగటు ఉష్ణోగ్రత 38 డిగ్రీలు సెంటిగ్రేడ్ ఉండగా నాలుగురోజుల క్రితం పూజించని విధంగా 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. కాగా ఈ ఎండల ప్రభావంతో భూగర్భజలాలు అడుగంటిపోగా, చెరువులు. కుంటల్లో నీరు అవిరిగా మారింది.నేటి తటాకాలలో నీరు ఆవిరిగా మారి లోతట్టు నేలలు బీటలు బారాయి. ఇది సాధారణ ఉష్ణోగ్రత కాదు..ఎపుడు 38 డిగ్రీల సెంటిగ్రేట్ దాటని ఉష్ణోగ్రత ఇపుడు ఏకంగా 41 డిగ్రీలకు చేరుకోవడం జీవనశైలికి ప్రమాదకరం.ఈ క్రమంలో ఉపాధికోసం పనికి బయటికి వెళ్లలేని పరిస్థితి.విధిలేక ఎండలో పొలంపనులకు వెళ్తే వడదెబ్బ తప్పదు..వయసుమల్లిన వృద్ధులు గంటసేపు ఎండలో తిరిగితే చాలు ప్రమాదకరమే..కాగా శ్రీ సత్యసాయి జిల్లాలో వేసవి తీవ్రతతో పాటు బోరుబావుల మరమ్మతులు, నిర్వహణ లోపాలతో తాగునీటి కష్టాలు పెరిగాయి. పుట్టపర్తి వంటి పట్టణాల్లో కూడా నీటి సరఫరా సక్రమంగా లేక మహిళలు నిరసనలు తెలుపుతున్నారు. సత్యసాయి తాగునీటి పథకానికి కూడా నిధుల కొరత, మరమ్మతుల అవసరం ఉన్నట్లు సమాచారం. పుట్టపర్తి మున్సిపాలిటీలోని కుమ్మరపేటలో నాలుగు రోజులుగా నీరు రాకపోవడంతో మహిళలు ఖాళీ బిందెలతో ఇటీవల కాలం బిందెలతో ఆందోళన చేసినసంగతి విదితమే.తాగునీటి పథకాల నిర్వహణలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో సుమారు ఆరేడు సంవత్సరాలుగా విద్యుత్ కోత, మోటార్లు కాలిపోవడం లాంటి సమస్యలు ఉండేవి కావు..కాగా గత నెలరోజులుగా ప్రభుత్వం అప్రకటిత విద్యుత్ కోతను అమలుచేస్తోంది. ఈ కారణంగా ప్రధానంగా బోరుబావుల మోటార్లు కాలిపోవడం, రిపేర్లు ఆలస్యం కావడం వల్ల నీటి సరఫరా నిలిచిపోతోంది. ఒకప్పుడు ప్రజల దాహార్తిని తీర్చిన సత్యసాయి తాగునీటి పథకం, ఇప్పుడు నిర్వహణ లోపాలతో ఇబ్బందులను ఎదుర్కొంటోంది.కార్మికులు వేత ఈ ప్రాజెక్టును ఆధునీకరించాలని ప్రభుత్వానికి ప్రజలు విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. కలెక్టర్ శ్యాం ప్రసాద్ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీడీఓలను ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గృహాలకు కుళాయి కనెక్షన్లు కల్పించే పనులు చురుకుగా జరుగుతున్నాయి. తీవ్ర దుర్భిక్ష ప్రాంతం కావడంతో భూగర్భ జలాలు పడిపోయి, నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల తాగునీటి కష్టాలు తీర్చాలనే అనంతపురం జిల్లా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల తాగునీటి కష్టాలు తీర్చాలనే లక్ష్యంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోంది. జల్ జీవన్ మిషన్ ద్వార...సత్యసాయి తాగునీటి ప్రాజెక్టును అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అంతటా తాగునీటిని అందించే మైలురాయిగా నిలిచిన సత్యసాయి తాగునీటి ప్రాజెక్టును తక్షణమే ఆధునీకరించాలని కోరుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఇదిలా ఉండగా మహిళలు తాగునీటి కోసం రోడ్డెక్కుతున్న సంఘటనలు అక్కడక్కడ రోజు జరుగుతూనే ఉన్నాయి.ఈ నేపథ్యంలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకూడదనే పట్టుదలతో అధికారులు తీసుకుంటున్న చర్యలు సరిపోవడం లేదు.గత గురువారం నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని. కలెక్టర్ ఆదేశం జారీచేశారు. ప్రశాంతి నిలయం సత్యసాయి జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య ఉత్పన్నం కాకూడదని, అందుకోసం అన్ని మండలాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కాగా భూగర్భజలాలు పూర్తి పూర్తిగా అడుగంటి పోవడం, నిర్వహణా వ్యయం పెరగడం, బోరు కు అవసరమైన విడిపరికరాల్లు అందుబాటులో లేకపోవడం లాంటి కారణాలతోసత్యసాయి తాగునీటి పథకంపై నీలినీడలు నెలకొన్నాయి. పంచాయతీ ఖాతాల్లో నిధులు సర్పంచులు మరమ్మతులు కూడా చేపట్టలేకపోతున్నారు. విద్యుత్తు బకాయిలు మోయలేని భారంగా మారాయి. బిల్లులు చెల్లించకపోవడంతో బోర్డు ప్రధాన కార్యాలయం నుండి విద్యుతసరపరా నిలిపివేతకు ఆదేశాలు వెలువడ్డాయి. రాయలసీమ జిల్లాల (కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు) కరువును తొలగించడానికి శ్రీశైలం రిజర్వాయర్ నుండి కృష్ణా నది వరద నీటిని తరలించే భారీ ఎత్తిపోతల పథకం. లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టు గత ఏడాది ఏర్పడిన వర్షాభావంతో ఎండిపోయింది.రాయలసీమలో కరువు పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించడం లక్ష్యం. శ్రీశైలం జలాశయం (మల్యాల వద్ద) నుండి వరద నీటిని (సుమారు 40 టి ఎం సి.) మళ్ళించడం ప్రధాన నీటివనరు. కర్నూలు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, చిత్తూరు, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలకు నీరు అందిస్తుంది.హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు రాయలసీమ ప్రాంతంలో పొడవైన కాలువ. శ్రీశైలం జలాశయం నుండి వరద నీటిని మళ్ళించి, సాగునీరు, తాగునీటిని అందించడానికి ఈ ప్రాజెక్టును నిర్మించారు.కాగా ప్రభుత్వం ముందు చూపులేకుండా జలవనరులు చెరువులు, కుంటలు నింపేందుకు చేపట్టని ప్రయత్నం నేడు ప్రజలకు శాపంగా మారింది.ఏది ఏమైనా గతేడాది వర్షాభావం, నీటి నిల్వలు ముందస్తుగా అంచనా వేసి చెరు వులు,కుంటలు, చిన్న చిన్న రిజర్వాయర్లు నదీ జలాలతో నింపని పాపానికి తాగునీటికి జనం కటకటలాడే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఇక దాహం తీర్చాలంటే భారీగా నిధులు ఖర్చుచేయడమే కాక అధిక వ్యయప్రయాసలకు లోనుకావాల్ ఉంటుంది. ఏది ఏమైనా మరో రెండో నెలల పాటు జిల్లా వ్యాప్తంగా నీటిని పొదు పుచేయడం, వచ్చే వర్షాలకు ప్రతి నీటిబొట్టును వడిసిపట్టే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది.ఇంకా వర్షాలు ప్రారంభం కాకముందే పొలాల్లో నీటిగుంటలు త్రవ్వి నీటిని పొదుపు చేసుకునే అవసరం ఎంతైనా ఉంది. ఇదిలా ఉండగా ప్రజలు వడదెబ్బ సోకకుండా అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగరాదని డాక్టర్లు చెపుతున్నారు. అధికంగా ద్రవాహారం తీసుకోవాలని , మసాలా వంటలు, నూనెతో చేసిన వంటలు తినరాదన్నారు.కాగా పండ్లు అధికంగా తినడం,పండ్ల రసాలు తాగడం, రోజుకు కనీసం మూడు లీటర్ల స్వచ్ఛమైన నీరు తాగడం మంచిదని డాక్టర్లు హితవు పలికారు.

## లేపాక్షి ఎం.జె.పి గురుకుల పాఠశాలలో ప్రశాంతంగా ముగిసిన 5వ తరగతి ప్రవేశ పరీక్ష

లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 12:

లేపాక్షి మండల కేంద్రంలోని పీఎం శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే బి.సి. వెల్ఫేర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల నందు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆది వారం జరిగిన 5వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంత వాతావ రణంలో ముగిసింది. ఈ పరీక్షా కేంద్రానికి మొత్తం 482 మంది విద్యార్థులు కేటాయిం చబడగా, వారిలో 402 మంది హాజర య్యారని, 80 మంది విద్యార్థులు గైర్హాజరై నట్లు ఇన్-చార్జ్ ప్రిన్సిపాల్ చందన తెలిపారు. డిపార్ట్ మెంటల్ ఆఫీసర్‌గా వ్యవహరించిన ఎల్. శ్యామలదేవి పర్య వేక్షణలో పరీక్షా ప్రక్రి య అంతా నిబంధ నల ప్రకారం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విజయవంతంగా జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ టి. ముస్తఫా, ఇతర పాఠశాల సిబ్బంది, పాల్గొని పరీక్షా నిర్వ హణను పర్యవేక్షిం చారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి ముఖ్య నాయకులు



అమరాపురం ఏప్రిల్ 12 సీమవార్త

మండల కేంద్రంలోని వీరశైవ కళ్యాణ మండపంలో గౌడనకుంట గ్రామానికి చెందిన సత్య సాయి జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య అన్న కుమారుడు డీలర్ నాగరాజు వివాహ వేడుకల్లోఆదివారం ముఖ్య నాయకులు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, మాజీ టిడిపి మండల కన్వీనర్, పిఎసిఎస్ అధ్యక్షుడు ఎన్ గణేష్, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, అమరాపురం జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ సర్పంచులు చంద్రశేఖర్ గౌడ్, ధనుంజయ, టిడిపి నాయకులు మంజునాథ్ హనుమంతరాయ , ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్ రెడ్డి, వలస దేవరాజ్, సీనియర్ నాయకులు పుల్లికుంట నాగరాజు, మంజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులను పిడి నరసయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దశదిన కార్యక్రమంలో గుట్ట బాబు



టి సుండుపల్లె ఏప్రిల్ 12 సీమ వార్త

మండలం పొలిమేరపల్లి గ్రామం గుంతరాజపల్లె కు చెందిన రెడ్డయ్య రాజు కుమారుడు పరమేశ్వరరాజు చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు గుట్ట బాబు ఈ కార్యక్రమంలో చమర్తి రెడ్డయ్య రాజు ,బలరామరాజు, టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట కమిటీ సభ్యులు గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, నిమ్మకాయల సిద్ధమనాయుడు పాల్గొన్నారు.

## అబ్బాస్ ఐఐటీ ప్రతిభా పరీక్షల్లో స్టేట్ లెవెల్‌లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు

టి సుండుపల్లి ఏప్రిల్ 12 సీమ వార్త




హైదరాబాద్ వారు నిర్వహించిన అబ్బాస్ ఐఐటీ వల్లంపేడ్ ప్రతిభా పరీక్షలలో స్టేట్ లెవెల్‌లో ఆర్ఎస్ఎస్ఎం, సైన్స్, మ్యాథమెటిక్స్, రీజనింగ్ మరియు ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రతిభ కనబరిచిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు, గజ్జల శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు , అబ్బాస్ ఫౌండర్ పవన్, ఏపీ సీఈఓ సాయిరాం చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మరియు మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో 13 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గుణశేఖర్, రెడ్డయ్య, అనిత, కరస్పాండెంట్ రెడ్డి చర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నీ పదవీ కాల కర్తవ్యం
## ప్రజలకు మేలు జరిగింది.

..... పదవి కాలం పూర్తి చేసుకున్న బూదిలిసర్పంచ్...రామాంజనేయులకు సన్మానం.


గోరంట్ల ఏప్రిల్ 12 సీమ వార్త.



ఐదేళ్ల మీ పదవి కాలంలో బాధ్యతావంతమైన కర్తవ్యంతో మీరు చేసిన పాలన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని బూదిలి సర్పంచ్ బాధ్యతలు పూర్తి చేసుకున్న రామాంజనేయులు ఆదివారం పలువురు సన్మానించారు.బూదిలి పంచాయితీ మాజీ సర్పంచ్ రామాశీజనేయులుకు పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా ఘన సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు క్రిష్టప్ప మూర్తి నాగరాజు రాము బూదిలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఇంటర్‌లో ఫెయిల్ అవుతానన్న భయంతో సూసైడ్.. కానీ మెరిట్ మార్కులతో పాస్!





| Hall Ticket | 2643103601 | Submit | Print |
|---|---|---|---|
| Hall Ticket No | 2643103601 | Total | 347 |
| Name | GANGADEVULA AKSHANTH | Result / Grade | B |

| Subject | Marks |
|---|---|
| ENGLISH | 67 - P |
| SANSKRIT | 60 - P |
| MATHEMATICS IA | 40 - P |
| MATHEMATICS IB | 58 - P |
| PHYSICS | 49 - P |
| CHEMISTRY | 54 - P |
| ENGLISH PRACTICALS | 19 - P |

ఇంటర్ ఫలితాల వేళ తీవ్ర విషాదం నెలకొంది. పరీక్షల్లో ఫెయిల్ అవుతాన్న భయంతో ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బోనకల్ మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గంగదేవుళ్ల అక్షాంత్ ఇటీవల ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలు సరిగ్గా రాయలేదని తెగ బాధపడ్డాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల కింద మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆదివారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలను చెక్ చేయగా అన్ని సబ్జెక్టులు పాస్ కావడం గమనార్హం. ఆక్షాంత్‌కు సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్‌లో 67, సంస్కృతంలో 60, మ్యాథ్స్-1లో 40, మ్యాథ్స్-2లో58, ఫిజిక్స్‌లో 49, కెమిస్ట్రీలో 54, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌లో 19 మార్కులు వచ్చాయి. మొత్తంగా ఫస్టియర్‌లో 470 మార్కులకుగానూ 347 మార్కులు సాధించిన బీ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ ఫలితాలు రాకముందే, ఫెయిల్ అవుతాననే భయంతో ఆక్షాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. ఇవాళ ఫలితాల వెల్లడి ఉండటంతో టెన్షన్ పడిపోయాడు. పరీక్షల్లో ఫెయిల్ అవుతాననే భయంతో మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే కొద్దిసేపటి క్రితం విడుదలైన ఫలితాల్లో 347 మార్కులు సాధించి, ఇంటర్ ఫస్టియర్ పాసయ్యాడు. ఈ విషయం తెలిసి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## రైతులు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలి.. జెనోమిక్స్ సీడ్స్ సంస్థ టీఎస్ఎం సీహెచ్ నాగయ్య



**చండూర్ :** రైతులు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలని జెనోమిక్స్ సీడ్స్ సంస్థ టీఎస్ఎం సీహెచ్ నాగయ్య అన్నారు. జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ప్రతినిధులు రైతు కట్కూరి నరసింహ వ్యవసాయ క్షేత్రాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి, టీఎస్ఎం సీహెచ్ నాగయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్క రైతు కొత్త వంగడాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. నాణ్యతతో కూడిన ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాలను రైతులు పండిస్తే లాభసాటీగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా రైతు వేసిన కొత్త రకం వరి పంటను పరిశీలించి రైతు అధిక దిగుబడి సాధించిన రైతులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతన్న ట్రేడర్స్ డీలర్ దొమ్మాటి స్వామి, సంస్థ ప్రతినిధి నకిరేకంటి సైదులు గౌడ్, రైతులు మారగొని పాపయ్య, వరికుప్పల యాదగిరి, చొల్లేటి దశరథ, ఒట్టి కోటి శ్రీనివాస్, కటుకూరి సత్తయ్య, కారింగు నరసింహ, వరికుప్పల ముత్తయ్య, వరికుప్పల శ్రీనివాస్, ఎంపల్ల నరసింహ, దేవసారి యాదయ్య, ఓర్సు వెంకన్న, కట్కూరి కృష్ణయ్య, కట్కూరి నరసింహ, వరీకుప్పల వీరయ్య, రేవల్లి మహేష్, కారింగు రాజు, వరికుప్పల వెంకన్న, జక్కలి సిద్దు, నౌసు రాజు తదితరులు పాల్గొన్నారు

## పంట మార్పిడి చేయమంటాడు.. చేస్తే వాటిని కొనడు.. సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం



కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుననదని.. పంట కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. పంట కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్లను ప్రారంభించలేదని.. వెంటనే కొనుగోలు సెంటర్లను ప్రారంభించి, మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ లను అధికారులు సందర్శించాలని సూచించారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకు పంటను అమ్ముకుని నష్టపోతున్నారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం అని అన్నారు. పలు జిల్లాలలో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలన్నారు.

## వివేకానంద మినీ స్టేడియం అభివృద్ధికి కృషి సమీండ్ల వాణి

**జగిత్యాల :** శారీరక దృఢత్వానికి వాకింగ్ వంటి అలవాట్లు ఎంతో ఉపయోగకరమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి అన్నారు. జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించిన డెయిలీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ వ్యాయామం చేయాలని సూచించారు. వివేకానంద మినీ స్టేడియంలో వాకర్స్‌కు అవసరమైన సౌకర్యాల అభివృద్ధికి మున్సిపాలిటీ తరఫున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలు, అవసరాలను చైర్ పర్సన్‌కు వివరించగా, వాటిని ప్రాధాన్యతగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అరవ లక్ష్మి, అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, వాకర్స్ పాల్గొన్నారు.

# కంటి చూపే జీవితానికి వెలుగు..!!







**ధర్మవరం, ఏప్రిల్ 12 సీమ వార్త**

ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, చేపట్టిన చర్యలు సానుకూల ఫలితాలను అందిస్తున్నాయి మంత్రి కార్యాలయం పేర్కొంది. మంత్రి చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరం ఐదవ రోజు కూడా ఆదివారం విశేష స్పందనతో కొనసాగింది. ఈ శిబిరం ద్వారా ఇప్పటికే అనేక మంది కంటి సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందుతున్నారు. గత నాలుగు రోజులుగా నిర్వహించిన పరీక్షల్లో కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపికైన వారిలో 40 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్, వీడియో కాల్ ద్వారా శస్త్రచికిత్సలు పూర్తి చేసుకున్న రోగులతో మరియు శంకర నేత్రాలయ వైద్య సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ, శస్త్రచికిత్సల అనంతరం వారి అనుభవాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కంటి చూపు తిరిగి పొందిన ఆనందాన్ని వ్యక్తం చేసిన రోగులతో ముచ్చటిస్తూ, వారి సంతృప్తి తనకు మరింత ప్రేరణనిస్తుందని మంత్రి పేర్కొన్నారు. అలాగే శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వారు చూపుతున్న అంకితభావాన్ని ప్రశంసించారు. ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలనే దిశగా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి కొనసాగుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా ఐదవ రోజు నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 99 మంది రోగులు పాల్గొనగా, అందులో 25 మందిని కంటిశుక్లం శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ ఎంపికైన వారికి ఈనెల 16వ తేదీ వరకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించబడతాయని వెల్లడించింది. అదనంగా వివిధ దృష్టి లోపాలతో బాధపడుతున్న 20 మందిని మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు పేర్కొంది. ఈ శిబిరం ద్వారా ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోందని, ముఖ్యంగా పేద మరియు వృద్ధులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారిందని నిర్వాహకులు తెలిపారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్య రంగంలో మరింత విస్తృత మార్పులు తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించనున్నాయని మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు భాను ప్రకాష్ రెడ్డి, శంకర నేత్రాలయ ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల నిలువు దోపిడీ



**నకిరేకల్ :** నకిరేకల్ మండలంలోని పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లుల్లో రైతుల నిలువు దోపిడీ ఆగడం లేదు. తాలు పేరుతో క్వింటాకు 10 నుంచి 12 కిలోల తరుగుకు ఒప్పుకుంటే దిగుమతి చేస్తామని, లేకుంటే దిగుమతి చేసుకోమని బాహటంగానే చెబుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో వారం రోజులుగా ఆయా కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు నిలిచిపోయాయి. ఇంత జరుగుతున్నా డీటీసీఎస్, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఆరుగాలం కష్టపడి పండించిన యాసంగి ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. ఓ వైపు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో అధికారుల అలసత్వం కారణంగా రైతులు అవస్థలు పడుతుంటే, మరో వైపు తాలు, తరుగు పేరుతో రైస్ మిల్లుల యాజమాన్యాలు రైతులను నిండా ముంచుతున్నాయి. నకిరేకల్ మండలంలో గోరెంకలపల్లి, మద్రూర్, మంగళపల్లి, మండలాపురం, చందుపట్ల, చీమలగడ్డ, తాటికల్, బైరెడ్డిగూడెం, కడపర్తి, ఓగోడు, వల్లభాపురం, టేకులగూడెం, నోముల, నెల్లిబండలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 6 కేంద్రాలు మినహా 8 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇంతవరకు కాంటాలు ప్రారంభించ లేదు. కాంటా వేసిన లారీలు పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లుల్లో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ కేంద్రాల నుంచి కాంటా వేసిన ధాన్యాన్ని మండలంలోని పవన్‌సాయి, వినాయక, శ్రీ హరికృష్ణ, శ్రీలక్ష్మీ సరస్వతి, శ్రీ లక్ష్మీసాయి, మహీంద్ర, శ్రీ వైష్ణవి, బీఎంవీ ఆగ్రో, విజయదుర్గ, శివశక్తి ఆగ్రో ఇండస్ట్రీస్, పారాబయిల్డ్ రైస్‌మిల్లులకు పంపుతున్నారు. ఒక్కో రైసు మిల్లు వద్ద 2 నుంచి 3 లారీలు దిగుమతి చేసుకోకుండా నిలిపివేసిన పరిస్థితి నెలకొంది. యాసంగి పంటల్లో కాసింత తాలు ఉన్నప్పటికీ అదే అదునుగా భావించిన కొన్ని పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు తమను తాలు, తరుగు పేరుతో ముప్పుతిప్పలు పెడుతూ నిలువు దోపిడీ చేస్తున్నాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరుగుకు అంగీకరించకుంటే ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. దీంతో రైతులు రోజుల తరబడి కేంద్రాల్లో పడిగాపులు కాయాల్సి వస్తోంది. ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా... కొనుగోలు కేంద్రాల వద్ద తమకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా సెంటర్లపై క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాలు, తరుగు పేరుతో మిల్లర్లు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నా డీటీసీఎస్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదనే విమర్శలు లేకపోలేదు. తాలు తరుగుపై, మిల్లర్లపై, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా లేవు



మెదక్ జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలను మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎం పద్మా దేవేందర్ రెడ్డి ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సమస్యల పరిష్కారానికి సంబంధించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ఐవీజు)కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. 120 మంది విద్యార్థులకు ఒకే టాయిలెట్ ఉండటం దురదృష్టకరమని అన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారని, కుళ్లిపోయిన కూరగాయలతో వంటలు చేస్తున్నారని మండిపడ్డారు. కళాశాలలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థుల నుంచి అదనపు మెస్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను బెదిరించడం, భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలని హెచ్చరించారు. వారం రోజుల్లోనే కళాశాలలో అన్ని మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వం, అధికారులకు గడువు విధించారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో మెడికల్, నర్సింగ్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం వాటిలో సరైన సదుపాయాలు కల్పించడం లేదని విమర్శించారు. విద్యార్థులు మంచి శిక్షణ పొందితే భవిష్యత్తులో సమాజానికి మెరుగైన సేవలు అందిస్తారని పేర్కొన్నారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మెదక్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మామిళ్ల ఆంజనేయులు. న్యాయవాది జీవన్ రావు, పట్టణ , కౌన్సిలర్లు బట్టి ఉదయ్, దీపక్ కుమార్, నాయకులు లింగా రెడ్డి, సురేందర్ గౌడ్,కిష్ట గౌడ్, మాయ మల్లేశం , ఆర్కే శ్రీనివాస్, సంతోష్, సాయి కుమార్, నవీన్, బాలరాజు, శ్రీలత వెంకట్ ,కిరణ్, స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.